విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల గురువారం 28 నవంబర్ 2024 పేజీలు :4 వెల : 5.00

# అభివృద్ధి పనులపై సీఎం స్పెషల్ ఫోకస్



**మన వార్త** గ్రేటర్ హైదరాబాద్ ఫ్యూచర్ హబ్గా అభివృద్ధి చెందుతుంది.ముఖ్యమంత్రి ఏ రేవంత్రెడ్డి స్వయంగా గ్రేటర్ డెవలప్మెంట్ యాక్టివిటీపై 2020 మాస్టర్ విజన్తో ముందుకెళ్తున్నారు. ఈ ప్రాంతంలో కేవలం ఏడాదికాలంలోనే రూ.లక్ష కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం విశేషం. సిటీలో ట్రాఫిక్ రద్దీని తట్టుకునేలా ఎలివేటేడ్ కారిడార్లు, మెట్రో, రోడ్లు, రవాణా సదుపాయాల విస్తరణను ఎప్పటికప్పుడు చేపడుతున్నారు. 2050 మాస్టర్ ప్లాన్ ప్రకారం సికింద్రాబాద్ అల్వాల్ సమీపంలో రాజీవ్ రహదారిపై రూ. 2,232 కోట్లతో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపడుతున్నారు.హైదరాబాద్ నాగ్పూర్ జాతీయ రహదారిపై రూ. 1,580 కోట్లతో డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. మెహిదీపట్నం స్కై వాక్ నిర్మాణాలకు ప్రధాన అడ్డంకిగా ఉన్న రక్షణ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేసేందుకు ముఖ్యమంత్రి పలుమార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్రంతో సంప్రదింపులు జరిపారు. గడిచిన పదేండ్లలో పెండింగ్లో ఉన్న ఈ భూముల స్వాధీన ప్రక్రియను కొత్త ప్రభుత్వం అధికారం చేపట్టిన మూడు నెలల్లోనే సాధించగలిగింది..ఇప్పుడున్న 69 కిలోమీటర్లకు అదనంగా ఫేజ్-2లో పాతబస్తీ మీదుగా ఎయిర్ పోర్టు వరకు 76.4 కిలోమీటర్ల మెట్రో విస్తరణ చేపట్టేందుకు రూపకల్పన జరుగుతున్నది. నాగోల్ నుంచి శంషాబాద్, రాయదుర్గ్ నుంచి కోకాపేట్, ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణ గుట్ట, మియాపూర్ నుంచి పటాన్చెరు వరకు, ఎల్బీ నగర్ నుంచి హయత్నగర్ వరకు రెండో దశలో మెట్రోరైల్ను విస్తరిస్తారు. అలాగే హైకోర్టు నూతన భవనానికి బుద్వేల్లో 100 ఎకరాల స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది.ఉస్మానియా ఆస్పత్రి నూతన భవనాన్ని గోషా మహల్ సమీపంలో నిర్మించేందుకు స్థలాన్ని కేటాయించారు. హైదరాబాద్ సిటీ ఇన్నోవేషన్ అండ్ ట్రాన్స్ఫర్మేటివ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ (హెచ్సీఐటీఐ) ప్రాజెక్టో భాగంగా జీహెచ్ఎంసీ పరిధిలో రహదారుల నిర్మాణానికి రూ. 8,996 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేశారు.వాటిలో రూ. 596.2 కోట్ల అంచనాలతో వరద నీటి కాలువల నిర్మాణం చేపట్టారు. కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ రద్దీని అధిగమించేలా రూ. 826 కోట్ల అంచనాలతో ఆరు జంక్షన్లను అభివృద్ధి చేస్తున్నారు. వీటిలో జూబ్లీహిల్స్ చెక్పోస్టు జంక్షన్, కేబీఆర్ ఎంట్రెన్స్ జంక్షన్, రోడ్ నెంబర్-45 జంక్షన్, ఫిలింనగర్, మహారాజా అగ్రసేన్, క్యాన్సర్ ఆస్పత్రి జంక్షన్లు ఈ ప్రాజెక్టులో ఉన్నాయి. మరోవైపు రూ. 18 వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం) నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నది.

# హాట్ టాపిక్గా బీజేపీ ఎమ్మెల్యేల హస్తిన టూర్




**మన వార్త** బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఎంపీలు హస్తిన బాట పట్టడం హాట్ టాపిక్గా మారింది. అందరినీ ఏక బిగిన ఢిల్లీకి పిలిచి ఏం చర్చించబోతున్నారనేది ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉండగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రస్తుతం కిషన్ రెడ్డి కొనసాగుతున్నారు. ఆయన స్థానంలో వేరొకరిని నియమించాల్సి ఉంది. ఈ స్థానం కోసం డీకే అరుణ, రఘునందన్ రావు, ఈటల, అర్వింద్ పోటీపడుతున్నట్టు ప్రచారంలో ఉంది. అయితే ఎవరిని నియమించాలనే అంశంపై ఏకాభిప్రాయం కోసం వీళ్లను పిలిచి ఉంటారా..? అనే చర్చ కూడా నడుస్తోంది. ఇదిలా ఉండగా.. సంకీర్ణ ప్రభుత్వాలే ఏర్పడుతున్న ప్రస్తుత తరుణంలో తెలంగాణలో పొత్తుల అంశంపై చర్చించేందుకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పిలిచారా..? అనే చర్చ నడుస్తోంది.మహారాష్ట్ర ఎన్నికల్లో సానుకూల ఫలితాలు రావడంతో బీజేపీ అధినాయకత్వం రంగంలోకి దిగడం హాట్ టాపక్ గా మారింది. సంకీర్ణాలతో ముందుకు పోవాలని భావిస్తే బీజేపీ, బీఆర్ఎస్ మధ్య పొత్తు ఉంటుందా? అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఉప్పు నిప్పులా మెదిగిలిన రెండు పార్టీలు.. క్రమంగా చేరువవుతున్నాయనే వాదన ఉంది. ఈ విషయాలను చర్చించేందుకు ఢిల్లీకి పిలిచినట్టు కూడా మరో వైపు చర్చ సాగుతోంది.రాష్ట్ర బీజేపీలో గత కొంత కాలంగా సమన్వయం కొరవడింది. క్రమశిక్షణకు మారుపేరుగా చెప్పుకొంటున్న కాషాయపార్టీ గాడి తప్పుతోందని పత్రికల్లో, టీవీల్లో కథనాలు వస్తున్నాయి. వాటిని చక్కదిద్దే విషయాన్ని కూడా అధినాయకత్వం మాట్లాడుతుందనే వాదన ఉంది. తెలంగాణలో వ్యూహమేంటి.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతోంది. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావాలంటే ఏం చేయాలి. ఎలా ముందుకు వెళ్లాలి.ఎవరిని కలుపుకొని వెళ్లాలి.ప్లస్ ఏంటి.మైనస్ ఏంటి.అనే అంశాపై దిశానిర్దేశం చేసేందుకు పిలిచారనీ అంటున్నారు. ఎలాంటి స్టాండ్తీసుకోవాలి.మిత్రులెవరు.శత్రులెవరు. అనే దానిపై ఈ సమావేశంలో అధినాయకత్వం క్లారిటీ ఇస్తుందనే చర్చ ఉంది.

# జీడిమెట్లలో ఇంకా అదుపులోకి రాని మంటలు



**మన వార్త** జీడిమెట్ల పీఎస్ పరిధిలోని ఎస్ఎస్వీ ప్లాస్టిక్ పరిశ్రమలో సంభవించిన అగ్నిప్రమాదం ఘటనలో.. మంటలు అంతకంతకూ పెరుగుతున్నాయి. 7 ఫైర్ఇంజిన్లు, 40 వాటర్ ట్యాంకర్ల సాయంతో మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ ఎంతకీ అదుపులోకి రావడం లేదు.పరిశ్రమలోని మూడో అంతస్తులో చెలరేగిన మంటలు గ్రౌండ్ ఫ్లోర్ వరకూ వ్యాపించాయి.దట్టమైన పొగ ఆ ప్రాంతమంతా వ్యాపించింది. పరిశ్రమలోని మొదటి అంతస్తులో అధిక మొత్తంలో పాలిథిన్ సంచుల తయారీకి వినియోగించే ముడి సరకు ఉండడంతో మంటలు అదుపుచేయడం కష్టంగా మారింది. మంటలను అదుపుచేసేందుకు అగ్నిమాపక సిబ్బంది, డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ, నాలుగు పోలీసు స్టేషన్లకు చెందిన సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. రాత్రి కావడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. పరిశ్రమ భవనం కూలిపోయే స్థితికి వచ్చిందని అధికారులు చెబుతున్నారు. మంటలు అదుపులోకి రావకపోవడంతో దూలపల్లి రోడ్డులో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు [illegible]

# వికటించిన మధ్యాహ్న భోజనం



**మన వార్త** రోజు మాదిరిగానే మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం తిన్న తర్వాత 21 మంది విద్యార్థులు అస్వస్థతకు గురవడంతో వెంటనే వారిని మాగనూరు ప్రభుత్వ హాస్పిటల్కి తరలించి చికిత్స అందిస్తున్నారు. గత బుధవారం ఇదే పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి 50 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనపై సీఎం రేవంత్రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనకు కారణాలపై వెంటనే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ను ఆదేశించారు. ప్రధానోపాధ్యాయుడు, ఎంఈవో మురళీధర్రెడ్డి, భోజన నిర్వహణ ఇన్ఛార్జి హెచ్ఎం బాపురెడ్డిలను సస్పెండ్ చేస్తూ పాఠశాల విద్యా సంచాలకుడు ఈవీ నర్సింహారెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ఆ పాఠశాల మధ్యాహ్న భోజన ఏజెన్సీని రద్దు చేశారు. ఆ ఘటన మరువక ముందే మరో 21 మంది విద్యార్థులు హాస్పిటల్ పాలు కావడం గమనార్హం.

# హిందువులకు భద్రత కల్పించండి బంగ్లా ప్రభుత్వానికి భారత్ సూచన




**మన వార్త** బంగ్లాదేశ్లో హిందువులు, ఇతర మైనార్టీలకు భద్రత కల్పించాలని ఆ దేశ ప్రభుత్వాన్ని భారత విదేశాంగ శాఖ కోరింది. హిందూ లీడర్ చిన్మయ్ కృష్ణదాస్ అరెస్ట్?పై ఆందోళన వ్యక్తం చేసింది.శాంతియుత నిరసనలు చేపట్టిన హిందువులు, మైనార్టీలపై లాఠీచార్జ్ సరికాదని పేర్కొంది. చిన్మయ్ కృష్ణదాస్ను అరెస్ట్ చేయడం, ఆయనకు బెయిల్ నిరాకరించడంపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.బంగ్లాలో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఇటీవల నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న కృష్ణదాస్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆయనపై దేశద్రోహం కేసు నమోదు చేసింది. దీంతో మంగళవారం ఢాకాలోని హజ్రత్ షాజలాల్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్లో కృష్ణదాస్ను పోలీసులు అరెస్ట్ చేశారు. కృష్ణదాస్ అరెస్ట్పై, బెయిల్ నిరాకరణపై తాము తీవ్ర ఆందోళనలో ఉన్నామని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఆయన అరెస్ట్కు నిరసనగా బంగ్లాదేశ్లో శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న హిందువులపై దాడులు చేయడం సరికాదని తెలిపింది. హిందు దేవాలయాలను అపవిత్రం చేయడం, మైనార్టీల ఇండ్లపై దాడులు, వారి వ్యాపార సంస్థలను దోచుకుంటున్న వారు పరారీలో ఉన్నారని, కానీ, తమ డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా ర్యాలీలో పాల్గొంటున్న కృష్ణదాస్పై ఆరోపణలు చేయడం దురదృష్టకమన్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

# వీళ్లు కొడుకులు కారు యమకింకరులు
## కన్నతల్లిని స్మశానంలో వదిలేసి



**మన వార్త** తల్లిదండ్రులకు అండగా నిలవాల్సిన కొడుకులు తల్లిని భారంగా భావిస్తున్నారు. కొందరు వృద్ధులైన తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు పంపిస్తుంటే కొందరు మాత్రం కనీన కనికరం కూడా చూపడంలేదు.అనాధలుగా రోడ్లపైన వదిలేస్తున్నారు. తాజగా వృద్ధాప్యంలో ఉన్న కన్నతల్లిని 8 రోజుల క్రితం కొందరు కసాయి కొడుకులు స్మశానంలో వదిలేశారు. జగిత్యాల జిల్లా మోతే గ్రామానికి చెందిన రాజవ్వకు నలుగురు కొడుకులు వారిని పెంచి పెద్ద చేసి పెళ్లిళ్లు చేసింది. వృద్ధాప్యంలో తల్లిని కంటికి రెప్పలా చూసుకోవాల్సిన నలుగురు కొడుకులకు భారంగా మారింది తల్లి రాజవ్వ.. దీంతో రాజవ్వని ఎలాగైనా వదిలించుకోవాలనుకొని కొడుకులు స్మశానంలో వదిలేశారు.గత ఎనిమిది రోజులుగా మోతె స్మశానవాటికలోనే వృద్ధురాలు రాజవ్వ కాలం వెల్లదీస్తోంది. తన నాలుగురు కొడుకులలో ఎవరి దగ్గరనూ ఆశ్రయం పొందలేక, చివరకు స్మశానంలో చివరి మజిలీ జీవితాన్ని వెల్లదీస్తోంది. ఆమె కుమారుడు, పెన్షన్ డబ్బుల కోసం తల్లిని దారుణంగా కొట్టి ఆమెను అచేతన స్థితిలో విడిచిపెటట్టడం విస్మయానికి గురిచేసింది. విరిగిన కాలుతో తన పనులు చేసుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటూ మంచానికి పరిమితమైంది. నలుగురు కొడుకులని కని, పెంచి అచేతనంలో ఉన్న తనను కనీసం మనిషిగా చూడడం లేదని ఆ తల్లి రాజవ్వ రోదిస్తుంది. ఈ పరిస్థితిలో రాజవ్వను వదిలి వెళ్ళిపోయిన కొడుకులపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్మశాన వాటికి చేరుకున్న సంక్షేమశాఖ అధికారులు అక్కడికి చేరుకొని రాజవ్వ ను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారం రోజులుగా స్మశాన వాటికలో బక్కచిక్కుకుపోయి ఉండడంతో కాస్త కోలుకున్న తర్వాత రాజవ్వ దగ్గర ఈ ఘటనపై పూర్తి వివరాలు సేకరించి వయోవృద్ధుల చట్టం ప్రకారం ఈ ఘటనపై అవసరమైన చర్యలు తీసుకుంటామని సంక్షేమశాఖ అధికారి నరేష్ తెలిపారు. ఈ క్రమంలో దుష్ట కుమారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

## కాంగ్రెస్ నాయకులతో కలిసి పత్రిక సమావేశం నిర్వహించారు



**గంభీరావుపేట నవంబర్ 27 (మన వార్త ప్రతినిధి** )బుధవారం రోజున కాంగ్రెస్ నాయకులతో కలిసి పత్రిక సమావేశం నిర్వహించారు. హమీద్ మాట్లాడుతూ అధికారం కోల్పోగానే కేటీఆర్ మతిస్థిమితం కోల్పోయాడు అనే ఎద్దేవా చేశారు .కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తూ వస్తుంది అది ఓర్వలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు అని, రైతులకు తగిన న్యాయం చేస్తూ రెండు లక్షల వరకు రుణమాఫీ చేశాం రెండు లక్షల పైన ఉన్న వారికి కూడా రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుంది,గతంలో ఎన్నడు లేనివిధంగా కాళేశ్వరం నీళ్లు లేకుండా భారతదేశంలోనే అత్యధిక వరి ధాన్యాన్ని పండించిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలిచింది అన్నారు వడ్ల కొనుగోలు కూడా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తున్నాం అన్నారు. జిల్లా కలెక్టర్ ఎంతో చిత్తశుద్ధితో నిత్యం ప్రజలతో మమేకమైతు ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా పనిచేస్తున్నారు వారిని దూషించడం కేటీఆర్ కు తగదు అని, మీ అయ్య కాళ్లు మొక్కితేనే మంచి కలెక్టర్ అవుతారా? లేకపోతే కాంగ్రెస్ కార్యకర్త అవుతారా మతి భ్రమించి మాట్లాడడం ఇకనైనా మానుకోవాలని కేటీఆర్ ను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్ర రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్, విట్టల్ నాయక్, అజా, కొత్తపల్లి రాజు గౌడ్, దేశెట్టి రాజశేఖర్, సోషల్ మీడియా వారియర్ గౌరీ శంకర్, ప్రసాద్ రావు, అక్కపల్లి బాలయ్య, లచ్చయ్య, నల్ల రాజకుమారు, బంగ్లా రాజు గౌడ్, జంగం రాజు, ప్రవీణ్, లక్కం బాబు, మాడుగుల మల్లయ్య తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వివిధ అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్



**కూకట్పల్లి,నవంబర్ 27(మన వార్త ప్రతినిధి రమేష్)**కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని కే పి హెచ్ బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస రావు డివిజన్లోని 7వ ఫేస్ వద్ద ఎస్టిపి ప్లాంట్ కి అనుసంధానంగా నిర్మితమవుతున్న ట్రంక్ సేవరజ్ పైప్ లైన్ పనులను పరివేక్షించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో డివిజన్లోని అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించామని, అందులో భాగంగానే ఇప్పటికే అనేక రోడ్లు పార్కులు, స్మశానవాటికలు మరియు నూతన పైప్ లైన్ నిర్మాణాలు పూర్తి చేసుకున్నమని, ఇంకా పెండింగ్లో ఉన్న పనులు కూడా త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో జిఎం ప్రభాకర్ రావు, డీజిఎం సంశీర్, టీఎస్ ట్రాన్స్కో శ్రీనివాస్, డి. ఈ .శ్రీదేవి ,ఏఈ సాయి ప్రసాద్, హెచ్ ఎం డబ్ల్యు ఎస్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ మాలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ



**గంభీరావుపేట్ నవంబర్ 27 మన వార్త ప్రతినిధి**
కేంద్రంలో జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. దోసల చంద్రం మాట్లాడుతూ డిసెంబర్ 1 2024 హైదరాబాద్ ఫేర్రేడు గ్రౌండ్స్ లో జరిగే సభ విజయవంతం చేయాలని మాలలంతా ఏకమై మరో ఉద్యమానికి నాంది పలకండి రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ ఉంటే చూస్తూ ఊరుకోవద్దు మన హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించుదాం బాబాసాహెబ్ అంబేద్కర్ వారసులుగా రాజ్యాంగ హక్కులు కాపాడుతూనే మాలల ఆత్మగౌరవాన్ని కాపాడుకునే ఉద్యమంలో భాగస్వామ్యం అవుదాం.1 ఆగస్టు 2024న సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చింది దక్షిణ భారతదేశంలో దళితుల ఓట్లను రెండు భాగాలుగా చీల్చి అధికారంలోకి రావడం కోసం బిజెపి కుట్ల చేసి వర్గీకరణ చేసింది అంతేకాదు నిత్యం బిజెపి ఆర్ఎస్ఎస్ చెప్తున్నట్లుగా బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తొలగించాలని కుట్రలో భాగంగానే సుప్రీంకోర్టు తీర్పులో క్రిమిలేయర్ కూడా చేర్చారు మోడీ ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధంగా ఆర్థిక అసమాన తల పేరిట తీసుకువచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను క్రిమిలేయరు పెట్టలేదు కానీ 3000 వేల సంవత్సరాల నుంచి కుల వివక్ష అంటరానితనం అనుభవిస్తున్న దళితులకు మాత్రం అమలు చేయాలని అంటున్నారు.ఉద్యోగులు విద్యార్థులు కర్షకులు కార్మికులు మహిళలు మేధావులు న్యాయవాదులు డాక్టర్లు ఇంజనీర్లు జర్నలిస్టులు వ్యాపారవేత్తలు రండి కదలిరండి మేల్కోండి కదం తొక్కండి దళితులు సామాజిక ఆర్థిక స్వేచ్ఛ సమానత్వంతో ప్రతి ఒక్కరు జీవించాలని అనుక్షణం తపించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందుకే భారతదేశంలో ఉన్న 1267 షెడ్యూల్ కులాలను ఒక జాబితాలో సమూహంగా చేర్చి ఇతరులతో సమానంగా జీవించే స్థాయిని కల్పించారు అందరితో సమానంగా జీవించాలంటే ముందుగా కుల వివక్ష అంటరానితనాన్ని అంతం చేయాలని అంబేద్కర్ భావించారు.

## కరీంనగర్ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ సంబంధిత కార్యక్రమం



**గంభీరావుపేట నవంబర్ 27 మన వార్త ప్రతినిధి**
జిల్లా ఏరువాక కేంద్రం కరీంనగర్ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ సంబంధిత ఎంట్రెప్రెన్యూర్షిప్ మరియు వ్యవసాయ అనుబంధ రంగాలమీద అవగాహన కార్యక్రమం ఈ రోజు జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో గంభిరావుపేట మండలంలోని గోరంటాల గ్రామములో రైతులకు వ్యవసాయ సంబంధిత ఎంట్రెప్రెన్యూర్షిప్ మరియు వ్యవసాయ అనుబంధ రంగాల మీద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యమాన్ని ఉద్దేశించి జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ శాస్త్రవేత్త మరియు కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని వ్యాపారంగా మలుచుకున్నపుడే రైతులు అధిక లాభాలు ఆర్జించవచని తెలిపారు. అలాగే ప్రస్తుత యాసంగికి అనువైన వరి రకాలు మరియు వాటి గుణ గణాలను వివరించారు మరియు ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు. అలాగే వరి కొయ్యాలను కాల్చకుండ నేలలోనే కలియదున్నాలని రైతు సోదరులకు సూచించారు. తదనంతరం జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ శాస్త్రవేత్త డా. ఎమ్. రాజేంద్ర ప్రసాద్, యాసంగి వరిలో పురుగులు మరియు తెగుళ్ల యాజమాన్యం గురించి వివరించారు. ముఖ్యంగా మొగిపురుగు మరియు అగ్గి తెగులు నివారణ చర్యలను రైతులకు తెలియజేశారు. ఆ తరువాత మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్ మాట్లాడుతూ రైతులందరూ శాస్త్రవేత్తలు చెప్పిన సలహాలు సూచనలు పాటించాలని మరియు వరి కోయ్యాలను కల్చవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ముకుంద కుమార్, సాయితేజ మరియు మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి డైరెక్టర్ అంజిరెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

## కార్మిక రైతు,ప్రజా,వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రధాని మోడీ వెంటనే గద్దె దిగాలి



**-వ్యవసాయ కార్మిక సంఘం...**
**-జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య డిమాండ్...**
**పరిగి . నవంబర్ .27. మన వార్త ప్రతినిధి :**
కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతు,కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పరిగి పట్టణం నేషనల్ హైవే రోడ్డుపై బస్టాండ్ దగ్గర రాస్తారొక,నిర్వహించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య మాట్లాడుతూ... కేంద్ర పాలకుల కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు రైతులు కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొంటు తీవ్రంగా నష్టపోతున్నారు. అన్ని పంటలకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేయాలని, రుణ మాఫీ చట్టం చేయాలని అనేక సంవత్సరాలుగా రైతులు పోరాడుతున్న మోడీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్స్ వల్ల కనీస వేతనం ఉద్యోగ భద్రత సామాజిక భద్రత, 8 గంటల పని దినం, ట్రేడ్ యూనియన్ హక్కు వంటి హామీలను రద్దు చేశారు. ఈ నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలని కార్మిక సంఘాలు అనేక సంవత్సరాలుగా పోరాడుతున్నాయి.దేశవ్యాప్తంగా రైతులందరికీ వెంటనే పూర్తిగా పంట రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.కార్మికులకు కనీస వేతనము నేలకు 26,000 పెన్షన్ 10000 అందరికీ ఇవ్వాలని. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపాలి. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు అమలు చేయాలలి, రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలి. మున్సిపల్ పట్టణ కేంద్రాలలో ఉపాధి హామీ పథకాన్ని వర్తింప చేయాలి. నిత్యవసర ధరలను వెంటనే తగ్గించాలి. మతాల మధ్య విభజన ఆపాలి.రాజ్యాంగంలో పొందుపరిచిన లౌకిక సంప్రదాయాలను కాపాడాలి. మహిళా సాధికారతను పెంపొందించాలి మహిళలు,చిన్నపిల్లలు దళితులు,గిరిజన,మైనార్టీ పై జరుగుతున్న దాడులను, అత్యాచారాలను, అరికట్టాలని డిమాండ్ చేశారు. లేకపోతే మోడీ కేంద్ర ప్రభుత్వంపై భవిష్యత్తులో ప్రజలు తిరగబడతారని మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించుతారని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎండీ.హాబీబ్,సత్యయ్య,మహిపాల్ రెడ్డి,రఘురామ్,జంగయ్య,,సత్యయ్య,శేఖర్, ప్రశాంత్,మనోహర్,సాయిబాబు, అనిల్, రాంచెంద్రయ్య, మొగులయ్య,మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## ఈ గ్రామాల మధ్యే, వడివడిగా అడుగులు..




**-కొత్తగూడెం ఎయిర్పోర్టు..**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 27 నవంబర్ (మన వార్త ప్రతినిధి)**
కొత్తగూడెం ఎయిర్పోర్ట్ నిర్మాణం విషయంలో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇప్పటికే వరంగల్ ఎయిర్పోర్టుకు నిధులు మంజూరు చేయగా.. రెండో ప్రాధాన్యంగా కొత్తగూడెం ఎయిర్పోర్టుపై దృష్టిపెట్టారు. ఈ మేరకు భూసేకరణ, సాధ్యాసాధ్యాలపై అధికారులు కసరత్తు మ్మొదలుపెట్టారు. ఈ ఎయిర్పోర్టు అందుబాటులోకి వస్తే ప్రజలకు కనెక్టివిటీ మెరుగు కానుంది.తెలంగాణలో కొత్తగా 4 ఎయిర్పోర్టులు నిర్మించేందుకు రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం రాష్ట్రంలో శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్టు ఒక్కటే ఉండగా.. వరంగల్ మామూనూరులో, కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్లలో కొత్త ఎయిర్పోర్టులు నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇప్పటికే వరంగల్ మామూనూర్ విమానాశ్రయ పునరుద్ధరణకు నిధులు మంజూరు చేశారు. తాజాగా.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం ఎయిర్పోర్టుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది.జిల్లాలో సుమారు 950 ఎకరాలను గుర్తించగా.లోకేషన్, 10 సంవత్సరాల వాతావరణ డేటా వంటి అన్ని వివరాలను అధ్యయనం కోసం కేంద్రానికి నివేదిక సమర్పించినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. కాగా, రాష్ట్రంలో 4 విమానాశ్రయాలను ప్రతిపాదించగా.. కొత్తగూడెం ఎయిర్పోర్టును గ్రీన్ఫీల్డ్ విమానాశ్రయంగా పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతోంది.కానీ ప్రతిపాదిత స్థలంలో పాక్షికంగా అటవీ భూమి ఉంది. దీనికి పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ నుండి క్లియరెన్స్ రావాల్సిన అవసరం ఉంది.ఈ ఎయిర్పోర్టు విషయమై.. సీఎం రేవంత్ కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో ఇప్పటికే మాట్లాడారని అధికార వర్గాలు చెబుతున్నాయి. సాధ్యాసాధ్యాల అధ్యయనం పూర్తి చేసి త్వరలోనే విమానాశ్రయ ప్రాజెక్టును చేపట్టడానికి కేంద్రం సుముఖంగా ఉందని చెప్పారు...

### ఖమ్మం జిల్లా సిపిఐ కార్యదర్శి పోటు ప్రసాద్ పార్థివ దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 27 (మన వార్త ప్రతినిధి)**
ఖమ్మం జిల్లా సిపిఐ కార్యదర్శి పోటు ప్రసాద్ పార్థివ దేహాన్ని పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పా ష కొత్తగూడెం మున్సిపల్ కౌన్సిలర్లు జములయ్య భూక్య శ్రీనివాస్ కొత్తగూడెం మాజీ ఎంపీపీ సలిగంటి శ్రీనివాస్ సిపిఐ పట్టణ నాయకులు తోట రాజు మాజీ కౌన్సిలర్ యూసఫ్ ఏఐటీయూసీ కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున రావు లక్ష్మీదేవి పల్లి మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాస్ చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి భాగం మాధవరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ ఆఫీస్ కార్యదర్శి సుధాకర్ సిపిఐ కొత్తగూడెం పట్టణ నాయకులు అస్లాం అజయ్ నివాళులర్పించారు.

## ఈనెల 29న జరుగు దీక్షా దివస్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త జయప్రదం చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 27 ( మన వార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గానికి నుండి 1000 కార్యకర్తలు కు తగ్గకుండా దీక్షా దివాస్ కార్యక్రమానికి తరలి రవాలి దీక్షా దివాస్ కార్యక్రమం సన్నాహక సమావేశం లో పాల్గొని నాయకులు కార్యకర్తలు ఉద్దేశించి ప్రసంగించిన .వనమా రాఘవఈనెల 29వ తేదీన దీక్ష దివాస్ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరుగు దీక్ష దివాన్ కార్యక్రమానికి కొత్తగూడెం నియోజకవర్గం నుండి 1000 మందికి తగ్గకుండా కార్యకర్తలు హాజరుకావాలని తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ వనమా రాఘవేందర్ ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీ లు బుక్య సోనా, బాదావత్ శాంతి, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ అంబుల వేణు, రుక్మేందర్ బండారి, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మాజీ ఎంపీటీసీలు, మాజీ కోఆప్షన్ సభ్యులు మరియు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల కమిటీల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కొత్తగూడెం మునిసిపల్ చైర్ పర్సన్ కాపు సీతామాలక్ష్మి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 27( మన వార్తా ప్రతినిధి)**
కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం ప్రాంతం లో ఆరో వార్డులో ఉన్నటువంటి మాదిగ సంక్షేమ సంఘం ఆఫీస్ లో కొత్తగూడెం యంగ్ అండ్ డైనమిక్ లేడీ లీడర్ కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కాపు సీతాలక్ష్మి మాదిగ సంక్షేమ సంఘం పెద్దలు నీళ్ల బోర్ కావాలని అడిగినారు తప్పకుండా నీళ్ల బోర్డు వేయిస్తా అని ఇచ్చిన మాటని నిలబెట్టుకున్నారు, మాదిగ సంక్షేమం సంఘం పెద్దలు మున్సిపల్ చైర్ పర్సన్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో జమలయ్య భూక్య శ్రీను మ దిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ వెంకన్న ప్రధాన కార్యదర్శి సామర్ల సమ్మయ్య జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బరిగెల భూపేష్, జిల్లా నాయకులు ఆవులూరి సంజీవరావు ఎస్.కె మైను. ఎండీ ఖాజాబక్ష ఎస్.కె షరీఫ్ ఎస్.కె షమ్మీ సుందర్ పాసి కొత్తూరి మదనయ్య కూరగాయల శ్రీనివాస్ కొత్తూరు రవి ఇల్లందుల దుర్గయ్య తిప్పారపు ఎల్లయ్య మద్దికుంట గణేష్ బొంకురి పోశం జంగం కృష్ణ పెరిక ఇల్లందుల పోచయ్య ఎస్.కె నాగుల్ మీరా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కళా యాత్ర...



**గంభీరావుపేట నవంబర్ 27 మన వార్త( ప్రతినిధి )**
చేపట్టిన ఆరు గ్యారంటీ ల పై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజాపాలన కళా యాత్ర తేది 19-11-2024 నుండి 07-12-2024 వరకు 19 రోజులు చేపట్టిన కళా యాత్ర బుధవారం రోజు భీరావుపేట్ మండల కేంద్రం, సముద్రాలింగాపూర్, నాగంపేట 3 గ్రామాల్లో జరిగింది, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాల లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు 56 వేల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కె దక్కుతుంది గృహజ్యోతి కింద పేదలకు 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకు సిలిండర్, ఆరోగ్య శ్రీ కార్డ్ 5లక్షల నుండి 10లక్షల రూపాయలవరకు పెంచడం జరిగింది, రైతులకు ఎకకాలంలో 2లక్షల రుణ మాఫీ చేసిన ముఖ్యమంత్రి,స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగింది,మహిళా శక్తి క్యాంటీన్ ల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని వారికీ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది, నైపుణ్యత ఉన్న యువత అన్ని రంగాల్లో రాణి%శీ%చాలని స్కిల్ యూనివర్సిటీ తో పాటు ఆటల్లో రాణిచాలని స్పోర్ట్స్ యూనివర్సిటీ ని రాష్ట్రము లో ప్రారంభం చేయడం జరిగింది ప్రభుత్వం ఏర్పడిన మొదటి సవత్సరములో విజయవంతంగా పూర్తి చేసిన ప్రజాప్రభుత్వం ప్రభుత్వ విజయాలపై సాంస్కృతిక సారథి కళాకారుల ప్రజాపాలన కళాయాత్ర, ఈకార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రేస్ నాయకులు,జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం టీం లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి, కళాకారులు పొత్తూరి రాజు, శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, వంతడుపుల గణేష్, , పూడూరు సంజీవ్, అంతడుపుల ఝాన్సీ, అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, ఆయా గ్రామాల ప్రజలు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజల తరపున ధన్యవాదాలు..

**- శంకరపట్నం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవగోని బసవయ్య గౌడ్...**



**శంకరపట్నం: నవంబర్ 27(మనవార్త ప్రతినిధి నేరేళ్ళ సంతోష్)**
మండల అభివృద్ధిలో భాగంగా శంకరపట్నం మండలానికి ఎం,జి,ఎన్,ఆర్,ఎస్ నిధులను రూ,,3.07 కోట్ల రూపాయలను మండలంలోని అన్ని గ్రామాలలో వివిధ అభివృద్ధి పనుల కోసం నిధులు విడుదల చేసిన మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మరియు బీసీ,రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి లకు మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపగోని బసవయ్య గౌడ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.

# మానవత్వాన్ని చాటుకున్ననర్మాలమాజి సర్పంచ్ ఏడబోయిన రాజు



**గంభీరావుపేట నవంబర్ 27 మన వార్త (ప్రతినిధి )**
గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఏడబోయిన రాజు మానవత్వాన్ని చాటుకున్నారు. దుబ్బాక మాచారెడ్డి ప్రధాన రహదారిలో రోడ్డు ప్రమాదంలో దుబ్బాక మండలం హబ్సిపూర్ గ్రామానికి చెందిన సాయి రోడ్డు ప్రమాదంలో బుధవారం రోజున గాయపడగా స్థానికులు నర్మాల సర్పంచ్ రాజుకు సమాచారం అందించడంతో హుటాహుటిన అక్కడికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించి 108 అంబులెన్స్ కు ఫోన్ చేసి వెంటనే దుబ్బాక ఏరియా హాస్పిటల్ కు క్షతగాత్రుని తరలించారు. వీరి వెంట నర్మాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఓరగంటి నర్సింలు గుండెల్లి రాజనర్సు వల్లెపు అనిల్ గోగుల రాజు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో 50 సెల్ ఫోన్ల స్వాధీనం..



**హుజూరాబాద్, నవంబర్ 27( మన వార్త ప్రతినిధి):**
హుజురాబాద్ డివిజన్ పరిధిలో గత కొంతకాలంగా సెల్ ఫోన్ పోగొట్టుకొని పోలీసులకు ఫిర్యాదు చేసిన అనంతరం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సుమారు 50 సెల్ ఫోన్లు కనిపెట్టి బుధవారం హుజురాబాద్ ఏసీపీ కార్యాలయంలో బాధితులందరికీ సెల్ ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ మాట్లాడుతూ సెల్ఫోన్ పోయిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయకుంటే దొంగిలించిన ఫోన్లతో అసాంఘిక కార్యక్రమాలు చేపట్టే ఆస్కారం ఉంటుందని అన్నారు. సెల్ ఫోన్ లో ముఖ్యమైన డాటాను చాలా జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సూచించారు. అనంతరం బాధితులు మాట్లాడుతూ ఇంత పెద్ద మొత్తంలో పోగొట్టుకున్న సెల్ ఫోన్లు కనిపెట్టి అందించడం అభినందనీయమని అన్నారు. పోలీసులు తమకు ఫోన్లు తిరిగి ఇప్పించినందుకు సంతోషంగా ఉందన్నారు. సెల్ఫోన్ బాధితులంతా పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సిఐలు తిరుమల గౌడ్, పులి వెంకట్ గౌడ్, జమ్మికుంట సిఐలు వర%గంటి రవి, కిషోర్, ఎస్సైలు తోట తిరుపతి, ఎన్. రాజకుమార్ లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విచారణ..



**జమ్మికుంట, నవంబర్ 27( మన వార్త):**
జమ్మికుంట మండలం కొరపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు పై వచ్చిన ఫిర్యాదు పై బుధవారం ఏ పి ఎం (ఎస్ ఇ ఆర్ పి) తో కలిసి పాఠశాల లో విచారణ చేపట్టారు. విచారణ లో వచ్చిన అంశాలపై నిర్వాహకురాలు అనారోగ్యం కారణంగా సోమవారం కుటుంబ సభ్యులచే పాఠశాలలో వంట చేయించడం జరిగినదని తేలింది. తప్పిదం మళ్లీ జరగకుండా చూస్తామని నిర్వాహకురాలు హామీ ఇచ్చారు. వారం రోజులు గ్రామ సంఘం చే ప్రతి రోజు పిల్లలకు వండిచే ఆహారాన్ని పరిశీలించాలని, ఏ విధమైన లోపాలు ఉంటే వెంటనే గ్రామ సంఘంచే మరొక గ్రూప్ నీ ప్రతిపాదించి మధ్యాహ్న భోజన పనిని అప్పగించాలని గ్రామ సంఘానికి అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,జమ్మికుంట ఎంపీడీవో బిమేష్,పంచాయితీ ప్రత్యేక అధికారి, పంచాయితీ సెక్రటరీ, గ్రామ సంఘం అధ్యక్షురాలు, వీ ఓ ఏ పాల్గొన్నారు.

# ప్రజా పాలన వజ్రోత్సవాలలో సాంస్కృతిక సారధి ప్రదర్శన



**శంకరపట్నం:నవంబర్ 27(నమస్తే జర్నలిస్ట్)**
రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి.. ప్రజా పాలన ఏడాది కాలంలో చేసినటువంటి సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు 6 గ్యారంటీల అమలు పై జిల్లా కలెక్టర్ పమేల సత్పతి.. ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్.. పర్యవేక్షణలో బుధవారం శంకరపట్నం మండలం కొత్తగట్టు, మొలంగూర్, మెట్ పల్లి గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారథి వడ్లకొండ అనిల్ కుమార్ బృందం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు రైతు రుణమాఫీ, గృహజ్యోతి ఉచిత కరెంటు,గృహలక్ష్మి సబ్సిడీ ద్వారా గ్యాస్,మహాలక్ష్మి పథక%శీ% ఉచిత బస్సు ప్రయాణం,50 వేలకు పైగా ఉద్యోగాల కల్పన,రెసిడెన్షియల్ స్కూల్లో మెరుగుపరచడం,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడం తదితర పథకాలపై పాటల ద్వారా వివరిస్తూ.. అవగాహన కల్పించారు.కార్యక్రమంలో కళాకారులు మహాదేవుని శ్రీధర్,ఎర్ర సురేష్,రావుల తిరుపతి,దొగ్గల శ్రీధర్, దొగ్గల రాజు,ఎండి నిజాముద్దీన్,రావుల సాయికుమార్,కొంకట తిరుపతి,ఎండి ఆసియా, పోతరవేని పద్మ,ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజి ఎమ్మెల్యే రసమయి



**ఇల్లంతకుంట నవంబర్: 27 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల పిఆర్టి యూ అధ్యక్షుడు తూంకుంట మోహన్ రెడ్డి,మండల సీనియర్ పాత్రికేయుడు,ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తూంకుంట శ్రీనివాస్ రెడ్డి ల సోదరుడు తూంకుంట దుర్గారెడ్డి.గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా బుధవారం మానకొండూర్ మాజీ శాసన సభ్యుడు డాక్టర్ రసమయి బాలకిషన్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు రాజన్న సిరిసిల్లా జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మేన్ సిద్దం వేణు,బియర్ ఎస్ పార్టీ ఇల్లంతకుంట,బెజ్జెంకి మండలాల అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి,మహిపాల్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటి చైర్మేన్,వేణు రావు,ఇల్లంతకుంట మాజి ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య,మండల సర్పంచ్ ల ఫోరమ్ మాజి ఉపాధ్యక్షుడు,అనంతారం గ్రామ మాజి సర్పంచ్ బొల్లం వెంకటేశం,మండల ఉప సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు సాధుల్,మాజీ కోఫ్షన్ సభ్యుడు సలీం,బియర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు రఘు,నాయకులు సత్తిరెడ్డి,బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల మహా పాదయాత్రకు తరలి వెళ్ళిన హుజూరాబాద్ నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకారులు



**జమ్మికుంట, నవంబర్ 27( మన వార్త ప్రతినిధి):**
ప్రథమ ప్రాధాన్యతగా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి - తెలంగాణ ఉద్యమకారుల ఫోరం.
రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల పాదయాత్ర కరీంనగర్ నుండి వేములవాడకు ప్రారంభించారు.హుజూరాబాద్ నియోజకవర్గ నుండి తెలంగాణ ఉద్యమకారులు తరలివెళ్లారు.ఈసందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు ఉద్యమకారులను గుర్తించలేదు.కే సి ఆర్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు తీరని అన్యాయం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ల స్థలము ప్రకటించడంతో ఈ ప్రభుత్వానికి ఉద్యమకారులు తమ వంతు అభినందనలు తెలుపుతూ వేములవాడ రాజేశ్వర స్వామివారికి మొక్కు తీర్చుకొనుటకు పాదయాత్ర చేయడం జరుగుతుందని ఉద్యమకారుల ఫోరం నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు ఓరుగంటి ఆనంద్, జిల్లా అధ్యక్షులు కనకం కుమారస్వామి,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, రాష్ట్ర యువజన కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, నియోజకవర్గం అధ్యక్షులు ఊకంటి మల్లాచారి, సంపత్, వేణుగోపాల్, మల్లేష్, మూడేళ్ల కుమారస్వామి, రాజబాబు,నీల నాగరాజు, అక్కపల్లి నవీన్, సతీష్, అఫ్జల్, మరియు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమకారులు పాల్గొన్నారు.

# గంజాయి డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన



**హుజూర్ నగర్ నవంబర్ 27 (మన వార్త)**
హుజూర్ నగర్ సి ఐ చరమంద రాజు , ఎస్ ఐ ముత్తయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని చైతన్య హై స్కూల్ లో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాభృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.సి ఐ చరమంద రాజు మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏ టి ఎమ్ కార్డ్ వివరాలు, ఓ టి పి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై100కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డి పి లు గా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తు మందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు ఎస్ ఐ ముత్తయ్య మాట్లడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు.యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైనపాస్వర్డ్లు పెట్టుకోవాలని అన్నారు.అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహనకల్పించారు.

# నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన



**నిజాంపేట్, నవంబర్ 27 (వార్త ప్రతినిధి రాజు)**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ గ్రామంలో భండారి లేఔట్ కాలనీ కి హైడ్రా కమీషనర్ రంగనాథ్ తుర్కచెరువు(నిజాంతలాబ్) ను పరిశీలించారు .కట్టకి అనుకుని ఉన్న ఒక షెడ్ ను రెండు రోజుల్లోగా తీపించాలని అధికారులకు ఆదేశించారు.కట్ట పైన నుంచి ఔట్లెట్ చూసి మొత్తం చెరువు సర్వే చేపించి మునిసిపల్ రెవెన్యూ అగ్రికల్చర్ అన్ని సంస్థలు కోఆర్డినేట్ చేసి ఇస్తారని వాళ్లకేమన్న ఇబ్బందులు ఉంటే ఇక్కడ ఉన్న కమ్యూనిటీ కోరిక మేరకు పర్సనల్ గా హైడ్రా సహకరించి చెరువును పరిరక్షించి రెండు నెలల్లో కార్యాచరణ రూపొందేలా చేయాలన్ని అన్నారు. అదేవిధంగా సి ఎస్ ఆర్ ఫండ్ కమ్యూనిటీ సహకారంతో చెరువును ప్రజలకు ఒకమంచి వాతావరణం కల్పించాలని,నీటి సమస్య లేకుండా ఉండేలా చూడాలని అధికారులకు చెప్పారు . ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మునిసిపల్ కమీషనర్ సాబీర్అలీ, స్థానిక మున్సిపల్ 27 వ వార్డ్ మహిళా కార్పొరేటర్ ఎల్లంబాయి జ్యోతి , భండారి లేఔట్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నర్సింహారెడ్డి బాచుపల్లి ఎమ్మార్వో, ఆర్ ఐ, సర్వేయర్, అగ్రికల్చర్ అధికారులు,కాలనీ సంక్షేమ సభ్యులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు

# సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి..



**–జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి...**

**జమ్మికుంట, నవంబర్ 27( మన వార్త):** ఈనెల 29,30 తేదీలలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరుప తలపెట్టిన సిపిఎం పార్టీ జిల్లా 10వ మహాసభలు జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం జమ్మికుంటలో ఆయన మాట్లాడుతూ కష్టజీవుల పక్షాన నికరంగా నిలబడుతూ, జిల్లాలో ప్రజా సమస్యలపై ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ జిల్లా పదవమాహసభలు జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ లో నిర్వహిస్తున్నామని, ఈ మహాసభల్లో మూడు సంవత్సరాల ఉద్యమాలను సమీక్షించుకొని, భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశించుకుంటామన్నారు. మహాసభలో ప్రజా సమస్యలపై తీర్మానాలు చేస్తామన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సంక్షేమ పథకాలను విస్మరిస్తూ కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తుందన్నారు.నాటి నుండి నేటి వరకు పేద ప్రజల పక్షాన కష్టజీవుల పక్షాన దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతున్నది ఎర్రజెండానే అన్నారు. భారత జాతీయ ఉద్యమంలో, క్రియాశీలకంగా పాల్గొన్నది ఎర్రజెండా పార్టీ అని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషించింది కమ్యూనిస్టులే అని చెప్పారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశభక్తి పేరుతో దేశసంపదను కార్పొరేట్లకు పప్పు బెల్లాల్ల అమ్ముతూ ఆర్థిక అసమానతలను పెంచి పోషిస్తున్నారన్నారు.స్విస్ బ్యాంకు లో ఉన్న నల్లధనాన్ని బయటకి తెచ్చి జనధన్ ఖాతాలలో 15 లక్షలు వేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో అతి ముఖ్యమైన గ్యారంటీ సొంత ఇంటి స్థలం ఉన్నవారికి 5 లక్షల రూపాయలు ఇస్తామన్న హామీ నేటికీ అమలు కావడం లేదన్నారు. రేషన్ కార్డు లేక అనేక మంది కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయడానికి మార్గదర్శకాలు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి శీలం అశోక్, కమిటీ సభ్యులు జక్కుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 6950 పలికిన పత్తి ధర..

**జమ్మికుంట, నవంబర్ 27( మన వార్త):**

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో మంగళవారం పత్తి ధర 6950 పలికింది. మార్కెట్ యార్డుకు 21 వాహనాలలో 183 క్వింటాల పత్తిని రైతులు అమ్మకానికి తెచ్చారు. మోడల్ ధర 6,800, కనిష్ట ధర 6600 పలికింది. ఏడుగురు రైతులు బస్తాలలో 13 క్వింటాల పత్తిని అమ్మడానికి తెచ్చారు. గరిష్ఠ ధర 6500 మోడల్ ధర 6400, కనిష్ఠ ధర 6000 లకు ప్రైవేట్ వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. క్రయ విక్రయాలను మార్కెట్ కార్యదర్శి మల్లేశం పర్యవేక్షించారు.

## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



**నవంబర్ 27 మన వార్త ప్రతినిధి.**

కద్తాల్ మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, భక్తి భావంతో మెలగాలని కద్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. స్వాములు మండలం, అర్ధమండలం మాలలు వేయడంతో మానవ ప్రవర్తనలో ఆధ్యాత్మిక చింతన పెరిగి మానవుని ప్రవర్తనలో వచ్చే మార్పులు అనేకంగా ఉంటాయని తెలిపారు. హనుమాన్ పల్లి గ్రామపంచాయతీలో హనుమాన్ దేవాలయంలో జరిగిన ఇరుముడి కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సమితి సభ్యులు నరసింహ చంద్రు సేవ్య రవి జగన్ స్వాములు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఆరిఫ్ ఇక లేరు...



**శంకరపట్నం:నవంబర్ 27(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**


శంకరపట్నం మండల టిడిపి అధ్యక్షుడు సయ్యద్ ఆరిఫ్(60) బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. ఆరిఫ్ కు భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు.మండలంలోని కేశవపట్నం గ్రామానికి చెందిన సయ్యద్ ఆరిఫ్ తెలుగుదేశం పార్టీలో నిక్కార్సయిన కార్యకర్తగా చెరగని ముద్ర వేసుకున్నాడు.అన్ని రాజకీయ పార్టీల నాయకులతో కలివిడిగా ఉంటూ.. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు పార్టీలు మారకుండా చురుకుగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ పూర్వ వైభవం తేవడానికి కృషి చేస్తున్నట్లు ఇటీవల జరిగిన పార్టీ కార్యక్రమంలో తెలిపారు.ఆయన మృతి పట్ల మండలంలో విషాదం నెలకొంది. అన్ని రాజకీయ పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు సామాజిక కార్యకర్తలు స్వచ్ఛంద సంస్థ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.గురువారం అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## తల్లారి నివాసంలో అయ్యప్ప పడిపూజ...



**నిజాంపేట్, నంబర్ 27 (మన వార్త ప్రతినిధి రాజు)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కో ఆప్షన్ మెంబర్ తల్లారి వీరేష్ ముదిరాజ్ నివాసంలో అయ్యప్ప అభిషేక పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ మహా పూజ కార్యక్రమానికి అయ్యప్ప తల్లారి రాజు, అయ్యప్ప దేవేందర్, మరి అయ్యప్ప స్వాములు, తల్లారి వీరేష్ ముదిరాజ్, చందు ముదిరాజ్, మరియు భక్తులు

# సీజనల్ వ్యాధులతో జాగ్రత్త..



**జమ్మికుంట, నవంబర్ 27( మన వార్త ప్రతినిధి):** సీజనల్ వ్యాధులతో జాగ్రత్తగా ఉండాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హుజురాబాద్,జమ్మికుంట అధ్యక్షులు,పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అంకం సుధాకర్ తెలిపారు. శీతాకాలం ప్రారంభం కావడంతో వాతావరణ%శీ%లో మార్పులు చోటు చేసుకున్నాయని చెప్పారు. దీనితో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశ%శీ% ఉందని అన్నారు. జ్వరం, జలుబు, దగ్గు, ఆస్తమా సమస్యలు తలెత్తుతాయని, ప్రజలు తగిన జాగ్రత్తలు పాటిస్తే సీజనల్ వ్యాధుల బారినపడకుండా ఉండొచ్చన్నారు. ఉదయం సాయంత్రం, రాత్రి వేళలో చలిగాలిలో తిరుగవద్దని, బయటకు వెళ్ళేటప్పుడు మాస్కులు, చలి కోట్లు, వెచ్చగా ఉండే దుస్తులను ధరించాలని సూచించారు.ఆస్తమా,దీర్ఘకాలిక రోగులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.జ్వరం, జలుబు, దగ్గు,చర్మపై దద్దుర్లు రావడం సమస్యలు వున్నవారు నిర్లక్ష్యం చేయకుండా డాక్టర్లను సంప్రదించాలని సూచించారు.రోగ నిరోధక శక్తి పెరిగే ఆహారం తీసుకోవాలని అన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి



**నవంబర్ 27 మన వార్త ప్రతినిధి**

**–ఎస్సీ బాయ్స్ హాస్టల్ రఘుపతి పేట ను ఆకస్మిక తనిఖీ కల్వకుర్తి ఆర్డీఓ..**

**–ఆహార విషయంలో శుచి శుభ్రత పాటించి జాగ్రత్తలు తీసుకోవాలి..**


కల్వకుర్తి ఎస్సీ బాయ్స్ హాస్టల్ ను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కల్వకుర్తి ఆర్డీవో రఘుపతి పేట ఎస్సీ హాస్టల్ తనికి చేయడం జరిగిందనీ. మధ్యాహ్నం భోజనపథకంలోవండినవంటనుపరిశీలించారు.భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార విషయంలో శుచి.శుభ్రత పాటించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా పర్యవేక్షణ చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలను తప్పు కుండా పాటిస్తూ పప్పు , కూరగాయలు.ఆకుకూరలను వండాలన్నారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీవో. హరిందర్ రెడ్డి. డిటి. ఎండి రౌఫ్.ఆర్.ఐ.హాస్టల్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఈనెల 29న వేపలగడ్డ గ్రామంలో జరిగే సుజాతనగర్ సిపిఎం మూడో మండల మహాసభను జయప్రదం చేయండి



ఈ సందర్భంగా జరుగుతున్నటువంటి భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి సుజాతనగర్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వీర్ల రమేష్ మాట్లాడుతూ సుజాతనగర్ మండలంలో గ్రామ శాఖ మహాసభలు అత్యంత ఉత్సాహపూరితమైన వాతావరణంలో జరుపుకొని మండల మహాసభలకు వేదిక వేపల గడ్డ గ్రామం కాబోతున్నది గ్రామంలో జరుగుతున్నటువంటి నూతనంగా ఏర్పాటు చేసిన దిమ్మె సిపిఎం జెండా ఆవిష్కరణ సందర్భంగా సిపిఎం గ్రామ శాఖ సుజాతనగర్ సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి భారీ బహిరంగ సభకు తెలంగాణ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ అన్నవరం కనకయ్య సిపిఎం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మచ్చ వెంకటేశ్వర్లు ఏజే రమేష్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ లిక్ బాలరాజు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుజాతనగర్ మాజీ సర్పంచ్ కున్సోతు ధర్మ హాజరవుతున్నారు ఈ యొక్క బహిరంగ సభ సందర్భంగా రైతుల వ్యవసాయ కార్మికులు కార్మికులు వామపక్ష శ్రేయోభిలాషులు సానుభూతిపరులు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క భారీ బహిరంగ సభను జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నాము ఈ సందర్భంలోనే బహిరంగ సభ అనంతరం మండల మహాసభలో ఈ మూడు సంవత్సరాల కాలంలో జరిగిన 12 సమీక్ష భవిష్యత్తు కాలంలో సుజాతనగర్ మండలం కార్పొరేషన్ వ్యతిరేకిస్తూ వ్యవసాయ కూలీలకు పెనుబారంగా మారినటువంటి కార్పొరేషన్ సుజాతనగర్ పంచాయతీ ఉపసంహరించాలని అదేవిధంగా రైతు రుణమాఫీ సంపూర్ణంగా జరపాలని సీతారామ ప్రాజెక్టు నీళ్లు సింగపూర్ ప్రాజెక్టుకు అనుసంధానం చేయాలని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఈ యొక్క మహాసభలో చర్చించబోతా ఉన్నాం కావున అత్యంత వైభవంగా జరిగే ఈ నెల 29 జరిగే భారీ బహిరంగ సభ అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పార్టీ మండల కమిటీ గ్రామ శాఖ కోరుతున్నాయి ఈ సమావేశంలో ఆహ్వాన సంఘం కార్యదర్శి పార్టీ మండల కమిటీ సభ్యులు కామ్రేడ్ బచ్చలకూర శ్రీనివాసరావు బుడుగుల శ్రీకాంత్ గండమాల భాస్కరరావు కొంపెల్లి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యగిరి స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు



**శాయంపేట మన వార్త (నవంబర్ 27)** మండల కేంద్రంలోని అతి పురాతనమైన ఆరు శతాబ్దాల చరిత్ర గలిగిన శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో బుధవారం ఉదయం అయ్యప్ప స్వామికి వినాయకునికి పంచామృతాలతో దేవాలయ చైర్మన్ గురు స్వామి సామల బిక్షపతి అభిషేకం నిర్వహించినారు.అయ్యప్ప స్వామి అష్టోత్తరాలతో దేవాలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి ప్రత్యేక పూజలు చేసినారు ఈ పూజ కార్యక్రమంలో గురు స్వాములు దిడ్డి రమేష్, బొల్లపల్లి సదానందం, కొప్పుల శ్రీధర్ రెడ్డి, గట్టు కిషన్, గోరంటాల ప్రశాంత్, శ్రీకాంత్, అఖిల్, చంద్ర భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అగ్రనేతలను దూషిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టింగులు

**–బీజేపీ మండల నేతపై యువజన కాంగ్రెస్ ఫిర్యాదు..**

**–కేసు నమోదు చేసి తిమ్మాపూర్ ఎస్ఐ: వివేక్..**

**శంకరపట్నం:నవంబర్ 27(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను తూలనాడుతూ సామాజిక మాధ్యమాల్లో వీడియో పోస్టింగ్ లు పెట్టిన తిమ్మాపూర్ మండలానికి చెందిన బీజేపీ మండల మాజీ అధ్యక్షునిపై తిమ్మాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ చేపట్టిన కుల గణనను వ్యతిరేకించడమే కాకుండా కుల గణనకు మద్దతు తెలిపిన పార్లమెంట్ లో కాంగ్రెస్ పక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీని కించపర్చే విధంగా బూతులు తిడుతూ.. సదరు బీజేపీ నేత సోషల్ మీడియాలో పోస్టింగులు పెట్టారు.కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను,రాష్ట్ర నేతలను దూషించిన బీజేపీ నేతపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ యువజన కాంగ్రెస్ తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు చెన్నబోయిన రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి రమేశ్, ఆశిక్ పాషా,మాచర్ల అంజయ్య, మెరుగు మోహన్, వరాల అనిల్ తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదు మేరకు తిమ్మాపూర్ ఎస్ఐ వివేక్ కేసు నమోదు చేశారు.

## దీక్షా దివాస్ కార్యక్రమాన్ని వనమా నాయకత్వంలో జయప్రదం చేద్దాం



**–కిలారు నాగేశ్వరరావు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 27 ( మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అని ఆనాడు కెసిఆర్ గారు తెలంగాణను సాధించడం జరిగింది దీనిని పురస్కరించుకొని ఈ నెల 29వ తారీఖున మన ప్రియతమ నాయకులు వనమావెంకటేశ్వరరావునాయకత్వంలో పాల్వంచ నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కిలారు నాగేశ్వరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు దీని సందర్భంగా ఈరోజు సాయంత్రము వనమా గృహంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో కిలారు పాల్గొని ప్రసంగించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనమా రాఘవ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్ మూర్తి, సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్, డిష్ నాయుడు, మల్లెల రవిచంద్ర, దాసరి నాగేశ్వరరావు, కనకాల బాలకృష్ణ, పోలే బోయిన వీర్రాజు, ఏనుగుల శీను, నామా నవీన్,బుక్య వీరన్న, మహిళా నాయకురాలు సింధు తపస్వి, పట్టణ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల, పత్తిపాటి శ్రీను, గోపాలకృష్ణ, సమ్మయ్య గౌడ్, బేతంశెట్టి విజయ్, కొంచర్ల రామకృష్ణ (ఆర్కే) వెంగళరావు, పరిటాల సుబ్బారావు కాశి మల్ల ఉదయ్ భాస్కర్, పసునూరి రవి, సేవ్య, శేఖర్, దినేష్,సతీష్,కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ తరపున ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

**నవంబర్ 27 మన వార్త ప్రతినిధి**

ఆమనగల్ పట్టణ కేంద్రంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరంవిజయవంతంగా ముగిసిందిదాదాపు ఈ కార్యక్రమంలో 4000 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా2800 మందికి పైగా ఉచితంగా కంటి అద్దాల పంపిణీ.150 మంది కంటి శుక్లాల పేషెంట్లకు ఉచితంగా విజయవంతంగా కంటి సర్జరీలు పూర్తిఉచిత కంటి వైద్య శిబిరం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగాఐక్యత ఫౌండేషన్ చైర్మన్%ే టి ఏ ఎస్ కే -సి.ఓ.ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ శంకర నేత్రాలయ వారిచే ఈనెల 19వ తేదీన ప్రారంభం అయ్యి తొమ్మిది రోజుల పాటు నిర్విరామంగా కొనసాగిన.ఈ ఉచిత కంటి శిబిరాన్ని దాదాపు 5000 మందికి పైగా సందర్శించగావీరిలో 4000(నాలుగు వేల మందికి) పైగా పరీక్షలు చేసుకోగాకంటి చూపు సమస్యలతో ఇబ్బంది పడుతున్నదాదాపు 2800 మందికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని.వీరిలో కంటి శుక్లాలతో బాధపడుతున్న 162(నూట అరవై రెండు) మంది పేషెంట్లను ఆపరేషన్ ప్రిపేర్ చేయగా వారిలో150(నూట యాభై)మంది పేషెంట్లకు విజయవంతంగా ఆపరేషన్ పూర్తి చేశామని,మిగతా 12 మంది పేషెంట్లు వివిధ కారణాలతో ఆపరేషన్ కి గైర్హాజరయ్యారని.నియోజకవర్గ నిరుపేదల కోసం ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలతో పాటు నియోజకవర్గ యువతను దృష్టిలో ఉంచుకొని ముందుకుసాగుతామని నిరుద్యోగ సమస్యను అధిగమించేందుకు కృషి చేస్తామని ఇంకా పెద్ద ఎత్తున ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని తెలియజేశారు.ఈకార్యక్రమంలోశంకర నేత్రాలయ డా. శంకర్, డా.అస్రా,రాజు తో పాటు శంకర నేత్రాలయ టీం సభ్యులు మరియుఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,నరేందర్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,చంద్ర శేఖర్,మల్లేష్ నాయక్,అభినవ్ రెడ్డి,యూసఫ్ బాబా,మల్లయ్య,రమేష్ నాయక్,కొండల్ యాదవ్,కొండల్ రెడ్డి,రమేష్ గౌడ్,రఘు,లింగం,మల్లేష్,శేఖర్,శ్రీపతి,శ్రీను,మహేష్,కళ్యాణ్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.